విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 20 అక్టోబరు 2024 | 8 పేజీలు

ప్రభుత్వ నిబంధనల మేరకు...

సఫాయి కరంచారిలకు
అన్ని సౌకర్యాలు కల్పించాలి

: సఫాయి కరంచారి కమిషన్ ఛైర్మన్ ఎం.వెంకటేశన్

పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం అన్ని సౌకర్యాల కల్పనతో నిబంధనల మేరకు చర్యలు

- మునిసిపల్ కమిషనర్ ఎన్.మౌర్య

- వార్త 2వ పేజీలో

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న సఫాయి కర్మచారిలకు ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సఫాయి కరంచారి కమిషన్ ఛైర్మన్ ఎం.వెంకటేశన్ అన్నారు. శనివారం తిరుపతి నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో కమిషనర్ ఎన్.మౌర్య ఆధ్వర్యంలో సఫాయి కరంచారిల సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సఫాయి కరంచారి ఛైర్మన్ వెంకటేశన్ మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జీతభత్యాలు ఏమేరకు చెల్లిస్తున్నారు. ఎటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు అనే విషయాలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు.

విజన్ డాక్యుమెంట్ తయారీలో...

నిపుణుల సూచనలు అమూల్యం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్
- ఐఐటి తిరుపతి కాన్ఫరెన్స్ హాల్‌లో స్వర్ణాంధ్ర 2047 తిరుపతి జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీపై వర్క్ షాప్

విశాలాంధ్ర -ఏర్పేడు: ఏర్పేడు, అక్టోబర్ 19: స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారీ నేపథ్యంలో జిల్లా గ్రోత్ రేట్ 15 శాతం పైన ఉండేలా గ్రోత్ ఇంజన్లతో ఆచర ణాత్మక జిల్లా ప్రణాళికల తయారీలో తిరుపతి ఐఐటీ ఐసర్ ప్రముఖ యూని వర్సిటీల సబ్జెక్ట్ నిష్ణాతుల సలహాలు సూచనలు ఎంతో

2

స్విమ్స్‌లో... పారిశుధ్య నిర్వహణ భేష్

- వార్త 8వ పేజీలో

జాతీయ రహదారిపై

ఘోర రోడ్డు ప్రమాదం

- వార్త 3వ పేజీలో

ఇరుగుళం, కొల్లడం గ్రామాల్లో...

భూముల సర్వే

- ఆందోళన చెందుతున్న పలువురు రైతులు

4

ఆధార్ చూపితే చాలు

- స్థానిక భక్తులకు కంచు గడప నుంచి ప్రవేశం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ముక్కంటి దర్శనం కోసం స్థానిక భక్తులకు వెసలుబాటు కల్పించారు. ఆధార్ చూపితే కంచు గడప వద్ద నుంచి నేరుగా ప్రవేశం కల్పించాలని ఆలయ అధికారులు నిర్ణయించారు. స్థానిక భక్తులు శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకోవాలం టే... ఆధార్ కార్డు చూపించి పీఆర్వో కార్యాలయంలో రసీదు తీసుకెళ్లాలని ఇటీవల నిబంధన విధించిన సంగతి తెలిసిందే. ఈ నిబంధనపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఇది ఆచరణలో స్థానికులకు ఇబ్బందులు వస్తాయని పత్రికల్లో కథనాలు ప్రచురితం అయ్యాయి. ఈ సమస్యను కొందరు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన ముక్కంటి ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ తో చర్చించారు. స్థానికుల నుంచి వస్తున్న విమర్శల నేపథ్యంలో వెసలుబాటు కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు దర్శనం విషయంలో స్థానికులకు వెసలుబాటు కల్పిస్తూ ముక్కంటి ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనం కోసం వచ్చే స్థానిక భక్తులు తమ ఆదార్ కార్డు చూపితే కంచు గడప వద్ద లోపలకు అనుమతిస్తారని... పీఆర్వో కార్యాలయంలో రసీదు తీసుకోవాల్సిన అవసరం లేదని చంద్రశేఖర్ ఆజాద్ తన ప్రకటనలో పేర్కొన్నారు, ఈవో చంద్రశేఖర ఆజాద్ నిర్ణయం పట్ల స్థానిక భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అవకాశం కల్పించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి స్థానిక భక్తులు కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు.

పార్టీల పేరుతో...

లోకల్ పాలిటిక్స్ వద్దు

8

తిరుమంజనం 'పీడ' వదిలింది..!

8

సచివాలయాల సిబ్బందిపై జడ్పీ ఛైర్మన్ ఆగ్రహం

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందికి నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవోకు ఆదేశం

విశాలాంధ్ర - వి.కోట: ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ జి. శ్రీనివాసులు సొంత మండలంలోనే సచివాలయ సిబ్బంది వ్యవహరిస్తున్న నిర్లక్ష్యం పై ఛేర్మెన్ మండిపడుతూ... సమయానికి సచివాలయానికి చేరుకోని సిబ్బందికి వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. వివరాల్లోకి వెళితే శనివారం మండల పరిధిలోని ఓగు పంచాయతీలోని సచివాలయానికి వెళ్లిన ఛైర్మన్‌కు ఉదయం 11.30 గంటలైనా తాళాలు సైతం తెరుచుకో పోవడంతో అసహనం వ్యక్తంచేశారు. అప్పటికే వివిధ పనుల నిమిత్తం చాలా మంది ప్రజ లు అక్కడ వేచి ఉండటంతో సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఇటీవల జిల్లాలో ఏ సచివా లయానికి వెళ్లినా ఇదే పరిస్థితి కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సచివాలయాల ద్వారా ప్రజల సేవలకోసం అందుబాటులో ఉన్న సిబ్బంది ప్రస్తుతం జవాబుదారి తనం లోపంతో వ్యవహరిస్తున్నారన్నారు. నాడు ప్రజల వద్దకు ఇంటింటికీ వెళ్లి సేవలందించిన సిబ్బంది కోసం అదే ప్రజలు వేచిచూడాలి రావడం విచారకరమన్నారు.

అన్ని సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర- తిరుపతి : పారిశుధ్య కార్మికులకు ప్రతినెల సరైన సమయంలో జీతాలు ఇచ్చేలా చూడాలన్నారు.. పీఎఫ్, ఈ ఎస్ ఐ వంటి వాటి గురించి కార్మికులు అందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. తరచూ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. లీడ్ బ్యాంకర్లతో చర్చించి ఎటువంటి పూచీకత్తు లేకుండా కార్మికులకు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు ఎటువంటి సమస్యలు ఉన్నా కమిషనర్‌ను కలసి తెలపాలని, లేకుంటే తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని చైర్మన్ అన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరికీ అన్ని సౌకర్యాలు చట్టబద్ధంగా కల్పిస్తున్నామని అందులో ఎటువంటి అలసత్వం లేదని, మాస్టర్ గదులు తక్కువగా ఉన్నాయని, స్థల పరిశీలన చేసి త్వరలోనే వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. పనిచేసే ప్రదేశాల్లో మహిళలకి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా మహిళా అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళల కోసం ప్రత్యేక గదులు కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్మికులకు కావాల్సిన యూనిఫాం, చెప్పులు, రక్షణ కవచాలు అందిస్తున్నామని చెప్పారు. విధుల్లో పాటించాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పిస్తూ, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, తుడా కార్యదర్శి వెంకట నారాయణ, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, తుడా సెక్రటరీ రాధిక, మేనేజర్ హసీమ్, శానిటరీ సూపర్ వైజర్స్ చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

నిపుణుల సూచనలు అమూల్యం

(మొదటి పేజీ తరువాయి) అమూల్యమైనవని జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీకి అవి ఎంతగానో ఉపయోగ పడతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఏర్పేడు సమీపంలోని ఐఐటి తిరుపతి కాన్ఫరెన్స్ హాల్ నందు శనివారం సాయంత్రం ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ, తదితర యూనివర్సిటీల సబ్జెక్ట్ నిపుణులతో స్వర్ణాంధ్ర 2047 తిరుపతి జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీ పై తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ కన్సల్టేటివ్ వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రోత్ రేట్ 15 శాతానికి తగ్గకుండా మన జిల్లా పొటెన్షియల్ గ్రోత్ రేట్ ఉండేలా పలు అంశాలపైన చర్చించారు. పర్యాటక , ఆతిథ్య రంగం, విద్యా, పరిశ్రమలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్ ప్రమోషన్, ఎలక్ట్రానిక్ హబ్ గా, ఇన్ఫ్రాస్ట్రక్చర్, లిథియం బ్యాటరీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, జిల్లాలోని వెంకటగిరి చీరలు, శ్రీకాళహస్తి కలంకారీ ఎంతగానో ప్రసిద్ధి చెందినవని తదితర అంశాలపై నిపుణులు పలు సలహాలు సూచనలు అందించారు. వారు ఇచ్చిన సలహాలు పూర్తి స్థాయిలో ఆచరణాత్మక జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీకిఎంతగానో ఉపయోగ పడతాయని కలెక్టర్ తెలిపారు. మైస్ టూరిజం, స్పిరిచువల్ టూరిజం, లీజర్ టూరిజం, జిల్లాలోని ట్రెక్కింగ్, జలపాతాలు, పులికాట్ లేక్, పులికాట్ బర్డ్ అభయారణ్యంలో ఫ్లెమింగో పక్షులు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి అని సూచించారు., నేలపట్టు అభయారణ్యం గ్రే ఫెలికాన్ తదితర వలస పక్షులు ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేస్తున్నాయని, చెప్పారు. ఇరకం దీవి, హిస్టారికల్ చంద్రగిరి కోట వంటివి పర్యాటకంగా ఎంతగానో మెరుగైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు.పలువురు నిపుణులు పైన పేర్కొన్న అంశాలపై మాట్లాడుతూ ప్రొడక్ట్స్ తయారు చేసిన వాటికి మార్కెటింగ్ లింకేజెస్ ఉండాలని సూచించారు. జిల్లా వెబ్సైట్ లో పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆతిథ్య రంగంలో కూడా మంచి సేఫ్ హెూటల్స్, ప్రభుత్వ పర్యాటక శాఖ అనుబంధంతో ఉంటూ వివరాలు వెబ్సైట్ లో అందుబాటులో ఉంటే బాగుంటుందని వారు సూచించారు. అలాగే రైతులకు వ్యవసాయ మెలకువలపై క్షేత్ర స్థాయిలో అందేలా చూస్తే మంచి ఫలితాలు ఉంటాయని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయంపై పూర్తి స్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తూ వారికి వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు అందిస్తున్నారని తెలిపారు.డైరెక్టర్ ఐఐటి మాట్లాడుతు పరిశ్రమల అవసరాలకు సరిపడా టెక్నికల్ నైపుణ్యం ఎందులో అవసరమో వాటిని గుర్తించి అందులో నిపుణులను తయారు చేసేలా ఆ మేరకు కాలేజీలకు పరిశ్రమలకు లింకేజెస్ అవసరం అని అభిప్రాయ పడ్డారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా పరిశ్రమల అవసరాల మేరకు నిపుణులను తయారు చేయాల్సి ఉంటుందని సూచించారు. అలాగే గ్రామాలు, విద్యా సంస్థలకు లింకేజ్ చేయడం ద్వారా చాలా ఉపయోగం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఐఐటి అరవింద్ కుమార్ పాండే, రాహుల్ సిరోహి, చంద్రశేఖర్, హేమంత్ కుమార్, ఉమా శంకర్, సత్య సిఎఓ క్రియా యూనివర్సిటీ, నాగరాజు రామారావు విసి మోహన్ బాబు యూనివర్సిటీ, వైస్ ఛాన్సర్ శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ఉమా, అప్పారావు విసి ఎస్వీ యూనివర్సిటీ, డైరెక్టర్ ఐజర్,అనిల్ కుమార్ ఎస్ఆర్సి ఐఐటి, బలరామన్ ఐఐటీ, ఎస్పిఎంవివి రిజిస్ట్రార్ రజని, డైరెక్టర్ ఐక్యూఎసి త్రిపుర సుందరి, కే త్రిపాఠి ఐఐటి, ఆర్డీఓ శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రణాళికా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, జోనల్ మేనేజర్ ఏపీఐఐసి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దొంగలించబడ్డ సొత్తు స్వాధీనం

- రాజనాల బండ మహిమగా విశేష పూజలు

విశాలాంధ్ర-చౌడేపల్లి : దొంగలించబడ్డ నగలు లభ్యం కాగా రాజనాల బండ ప్రసన్న ఆంజనేయస్వామి మహిమగా భక్తులు విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారువారి కథనం మేరకు... అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం చెరుకువారి పల్లికి చెందిన అజయ్ బాబు ఇంట్లో 5 నెలల క్రితం రూ 5 లక్షలు విలువ చేసే బంగారం రూ 25 వేల నగదు దొంగలించబడింది ఎక్కడ వెతికిన ప్రయోజనం కనిపించకపోవడంతో రాజనాల బండను ఆశ్రయించారు అనుమానితులను పిలిపించి విచారించారు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి స్వామివారి మహిమను తెలుసుకొని తనే దొంగలించానని సమయం ఇవ్వాలని తెలపడంతో పెద్ద మనుషులు అతనికి సమయం ఇచ్చారు అయితే నెలలు గడుస్తున్న ఇవ్వకపోవడంతో మరల అతన్ని రాజనాల బండ పైకి పిలిపించి ప్రమాణం చేయిస్తామని తెలుపుగా భయపడ్డ అతను 42 గ్రాముల బంగారం గొలుసు 20 గ్రాముల గాజులను సొంతదారులకు ఇచ్చేశారు కాలయాపన అయినప్పటికీ తమ సొమ్ము లభ్యమైనందున స్వామి వారి మహిమగా వారు తరలివచ్చి ప్రసన్న ఆంజనే యస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధా న అర్చకుడుకృష్ణమూర్తి గ్రామపెద్దలుఈశ్వర్‌టీటీడీ అధికారులు స్థానికులు పాల్గొన్నారు.

విశ్వం స్కూల్లో...

ప్రపంచ ఆహార వారోత్సవాలు

విశాలాంధ్ర- తిరుపతి: జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో "ప్రపంచ ఆహార దిన వారోత్సవాలు" సందర్భంగా తిరుపతి విశ్వం టాలెంట్ స్కూల్ నందు "ఆరోగ్యానికి హాని కలిగించే జంక్ ఫుడ్స్ నియంత్రిద్దాం" అనే అంశంపై సదస్సు జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఆహార భద్రత ప్రమాణాల అధికారులు మద్దిలేటి ,నర్మదా ముఖ్య అతిధులుగా విచ్చేసి మాట్లాడుతూ 'నేడు విక్రయిస్తున్న రెడీమేడ్ ,జంక్ ఫుడ్స్ ఆకర్షణీయంగా ఉండడానికి రంగులు రుచికి టేస్టీ సాల్టు, నిల్వ ఉండటానికి వాడే రసాయనాలు వల్ల పిల్లలకు ఉబకా యము, జ్ఞాపక శక్తి ,కంటి చూపు తగ్గడం ,చర్మవ్యాధులు, ప్రమాదక రమైన లివర్ క్యాన్సర్లు సంభవిస్తున్నాయని, ఇవి గుర్తుంచు కొని ప్రతి వినియోగదారుడు న్యాన్యతా ప్రమాణాలలేని విక్రయశాలలను బహిష్కరించాలని, ఇలాంటి అనారోగ్యాన్ని కలిగించేవి విక్రయించడం నేరమని, కల్తీ నిరూపతమైతే ఐదు లక్షల రూపాయల వరకు జరిమానా తో పాటు కఠినమైన జైలు శిక్ష ఉంటుందని వ్యాపార సంస్థలు కూడా గుర్తించాలని కోరారు. జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు, పి. రాజారెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల హక్కులలో ఆహార భద్రత హక్కు చాలా విశిష్టమైనదని, నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయించే వారిని నిలదీసి ప్రశ్నించాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం, ఓ సామాజిక బాధ్యతగా కృషి చేయాలని, పోషక విలువలు లేని జంక్ ఫుడ్స్ కంటే పోషక విలువలు కలిగిన చిరుధా న్యాలు, తాజా ఆకుకూరలు,కూరగాయలు పండ్లు తిని ఆరోగ్యాన్ని కాపా డుకోవాలని, అధికారులు కూడా నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. విశ్వం విద్యా సంస్థల డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి మాట్లాడుతూ మన శరీ రంలోని అత్యంత కీలకమైన అవయవాల్లో మెదడు ఒకటి అని,మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు అవసరం అని,సరైన ఆహారం జ్ఞాప కశక్తి, ఏకాగ్రత, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది అని తెలిపారు.

నగరం పంచాయతీలో

64 లక్షలతో సిసి రోడ్లకు భూమి పూజ

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటి నగరం పంచాయతీ పరిధిలోని పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం 64 లక్షలతో సిమెంటు రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఈవో నాగరికతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి పథకం ద్వారా రోడ్లు బాగుండాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. గ్రామీణ రోడ్లు బాగుంటే ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారని పేర్కొన్నారు. కార్వేటినగరం మండలానికి 132 పనులు మంజూరు అయిందని వివరించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సర్పంచ్ ధనుంజయ వర్మ, టిడిపి నాయకులుబీసీ సంఘ అధ్యక్షులు రవి యాదవ్, టిడిపి పట్టణ అధ్యక్షులు జగన్నా థం, చిత్తూరు జిల్లా మైనారిటీ కార్యదర్శి సంధాని. సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సిడి కండి గగ్రామంలో దాదాపుగా 20 లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూ మీ పూజ నిర్వహించారు. సిసి రోడ్లు మంజూరు కావడం ఓ వరమని బూత్ కన్వీనర్దాసరి గణేష్, కుప్పారెడ్డిలు అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు యాదవ్, చంద్రయ్య, గోపాల్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

కన్నలి సుబ్రహ్మణ్యంరెడ్డి భౌతికకాయానికి

ఎమ్మెల్యే బొజ్జల నివాళి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కన్నలి సుబ్రహ్మణ్యం రెడ్డి భౌతిక కాయానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఏర్పేడు మండలం, ఇసుక తాగేలి గ్రామంకు చెందిన కన్నలి సుబ్రహ్మణ్యం రెడ్డి స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఏర్పేడు మండలం, ఇసుక తాగేలి గ్రామంకు చేరుకొని కన్నలి సుబ్రహ్మణ్యం రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

పివికేఎన్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో టపాకాయల విక్రయం

విశాలాంధ్ర -చిత్తూరు :

దీపావళి పండుగ పురస్కరించుకుని చిత్తూరు పట్టణం లో టపాకాయల అమ్మకానికి పి వి కె ఎన్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ ను ఖరారు చేయడం జరిగిందని చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. టపాకాయల అమ్మకానికి స్థల నిర్ధారణ విషయమై అగ్నిమాపక, పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ, సెక్రెటరీ మార్కెటింగ్, ఇరిగేషన్ శాఖ, టపాకాయల అసోసియేషన్ డీలర్స్ తదితరులతో వన్ మాన్ కమిటీ నియమ నిబంధనలను అనుసరించి చిత్తూరు ఆర్ డి ఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. టపాకాయల అమ్మకానికి పి వి కె ఎన్ డిగ్రీ కళాశాల, మార్కెట్ యార్డ్ ను పరిశీలించగా చిత్తూరు పి వి కె ఎన్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ ను ప్రజలకు సౌకర్యం గా గుర్తించి ఖరారు చేయడం జరిగిందని ఆర్ డి ఓ ఆ ప్రకటన లో తెలిపారు.

చెంబేడు కాలువలో గుర్తు తెలియని శవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో న్యాయస్థానం వెనుక వైపు గల చెంబేడు కాలువలో గుర్తుతెలి యని పురుషుని శవం శనివారం పోలీసులు కనుగొన్నారు. ఈ వ్యక్తి వయసు 35-40ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు తెలి పారు. ఇతడు నల్లరంగు, తెలుపురంగు పువ్వులు గల ఫుల్ చొక్కా తెలుపు గీతలు కలిగిన నలుపు రంగు ఫ్యాంటు ధరించి ఉన్నాడు. ఇతని సయాచారం తెలిసిన వారు శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసు స్టేషన్‌లో తెలియచేయాలని సీఐ సి.వెంకటేశులు కోరారు.

దళిత ఉద్యోగుల హక్కులను కాపాడండి

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు

విశాలాంధ్ర- చిత్తూరు: దళిత ఉద్యోగుల హక్కులను కాపాడాలని. ప్రభుత్వ సంస్థలకు సూచించారు . శనివారం కర్ణాటక రాజధాని బెంగళూరు లో జాతీయ ఎస్సీ ఎస్టీ సంక్షేమ పార్లమెంటరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశాలలో కర్ణాటక రాష్ట్ర చీఫ్ సెక్రటరీ డాక్టర్ షాలిని రాజ్ నీష్ తో కలిసి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత ఉద్యోగుల హక్కులను పరిరక్షించడంతోపాటు, వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని చిత్తూరు ఎంపీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పలు జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీ అయ్యప్ప స్వామికి మొక్కు చెల్లించిన జనసైనికులు

విశాలాంధ్ర - పుంగనూరు: జనసేనపార్టీ మండల అధ్యక్షులు విరుపాక్షి ఆధ్వర్యంలో జనసైనికులు శనివారం రోజున శబరిమల యాత్రలో శ్రీ అయ్యప్ప స్వామికి మొక్కు చెల్లించుకోవడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు విరుపాక్షి మాట్లాడుతూ జనసేన పార్టీ జాతీయ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ 2024 శాసనసభ ఎన్నికల్లో శాసనసభ్యుడుగా గెలవాలని అలాగే జనసేన పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటూ గత ఏడాది శబరిమలయ యాత్ర చేపట్టి శ్రీ అయ్యప్ప స్వామికి మొక్కుకోవడం జరిగిందన్నారు అందులో భాగంగా జనసేన పార్టీ జాతీయ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ శాసన సభ్యులుగా ఎన్నిక కావడం అలాగే కుటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా బాధ్యతలు చేపట్టినందుకు గాను 41 రోజు అయ్యప్ప స్వామి మాల ధరించి శబరిమల యాత్ర చేపట్టి శ్రీ అయ్యప్ప స్వామికి. మొక్కు చెల్లించుకోవడం జరిగిందన్నారు అదేవిధంగా రానున్న రోజుల్లో జనసేన పార్టీ అధికారంలోకి వచ్చి మా నాయకుడు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని స్వామివారిని దర్శిం చుకుని వేడుకోవడం జరిగిందన్నారు శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు మా నాయకుడుకు ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హరి నాయక్ బాలాజీ నాయక్ వెంకటేష్ టీవీ రమణ కూటమి నాయకులు హరీష్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

టపాకాయల గోదాములు తనిఖీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా తొట్టంబేడు మండల పరిధిలో గల టపాకాయల గోదాములను శనివారం తహసీల్దారు మధుసూదనరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారి లైసెన్సులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మధుసూదనరావు మాట్లాడుతూ... కలెక్టరు ఇచ్చిన మార్గదర్శకాలను ప్రతి టపాకాయల వ్యాపారి పాటించాలన్నారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధన ఉల్లంఘిస్తే లైసెన్సుల రద్దుకు సిఫారసు చేస్తామని ఆయన హెచ్చరించారు. గోదాముల్లో ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాపారులను ఆదేశించారు. ప్రతి వ్యాపారి నిబంధనలకు లోబడి టపాకాయలు విక్రయించాలన్నారు. ఈయన వెంట డిప్యూటీ తహసీల్దారు జగన్మోహన్, సీనియర్ అసిస్టెంటు నారాయణ, రెవిన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

పెనుమూరులో నేడే పల్లె పండగ

విశాలాంధ్ర- పెనుమూరు: పెనుమూరు మండలంలో నేడు పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించునున్నట్లు పెనుమూరు ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 గంటలకే కావూరు వారి పల్ల, 10 గంటలకి గంగు పల్లి పంచాయతీ. పదిన్నర గంటలకి సి ఆర్ కండిగ గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమానికి జీడి నెల్లూరు శాసనసభ్యులు థామస్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్ర మానికి టిడిపి నాయకులు. గ్రామపం చాయతీ సర్పంచులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

స్నాన ఘట్టాలను పరిశుభ్రంగా ఉంచండి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: స్వర్ణముఖినది ఒడ్డున సన్నిదివీధిలో గల దివ్య కైలాసగంగ స్నాన ఘట్టాలను పరిశుభ్రంగా ఉంచాలని ముక్కంటి భక్తులు కోరుతున్నారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనం కోసం వచ్చే చాలా మంది భక్తులు ఈ స్నాన ఘట్టాల వద్ద స్నానం చేసి దుస్తులు ఇక్కడే విడిచి వెళు తున్నారన్నారు. భక్తులు విడిచి పెట్టే దుస్తులు ఎప్పటికపుడు తీసివేయాల్సి ఉంది. అయితే ఆలయ సిబ్బంది అలా చేయక పోవడంతో స్నాన ఘట్టాల వద్దే దుస్తులు మురిగి పోతు న్నాయి. ఈ కారణంగా దివ్య కైలాస స్నాన ఘట్టాల ప్రాంతం అపరిశుభ్రంగా మారుతోంది. ముక్కంటి ఆలయ అధికారులు ఇకనైనా స్పందించి ఈ సమస్యను పరిష్కరించ వలసి ఉంది.

జాబ్ మేళాలో 43మంది ఎంపిక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లా యి మెంట్ ఎక్స్చేంజ్, సిడాప్, డీఆర్డీఏ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాలో 43మంది ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళాకు వివిధ రంగాలకు చెందిన నాలుగు బహుళ జాతి కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాకు మొత్తం 92మంది యువ తీ యువకులు హాజరు కాగా... ఇందులో కంపెనీల ప్రతినిధులు 43మందిని ఎంపిక చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.శ్రీలత, జేకేసీ కో-ఆర్డినేటరు గం గారాం, జేకేసీ ఎఫ్టీఎం గిరిజ, స్కిల్ డెవలప్మెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఏ.గణేష్, నైపుణ్యా భివృద్ధి సంస్థ సిబ్బంది ఎన్ లక్ష్మీ మోహన్ ,పి వినయ్ పాల్గొన్నారు.

సకాలంలో సలహాలిచ్చి రైతులకు సాయపడండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోవు రబీలో సకాలంలో సరైన సలహా లు ఇచ్చి రైతులకు సాయపడాలని వ్యవసాయ జిల్లా ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ భాస్కరయ్య కోరారు. శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ సమావేశ మందిరంలో శనివారం డివిజను స్థాయి రైతు సేవ కేంద్రాల సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...వరిలో రకాల ఎంపిక నుంచి, నారు పెంపకం, నాట్లు ఎరు వుల యాజమాన్యం, చీడల నివారణపై రైతులకు ఎప్పటిక ప్పుడు శాస్త్రీయ సలహాలు అందించాలని సిబ్బందికి ఆయన సూచించారు. సేంద్రియ ఎరువుల వాడకం పెంచి రసాయన ఎరువులు, కలుపు మందుల వాడకం తగ్గించాలని కోకారు. రసాయన కాలు ష్యాల నుంచి నేలలను కాపాడి, భావితరాలకు ఆరోగ్యమైన భూమిని అందించాలన్నారు. ప్రస్తుతం వర్షాలు సానుకూలంగా పడుతుం డడంతో రైతులకు అండగా ఉండి పంట దిగుబడులు పెంచాలని కోరారు. ఇక జిల్లా వనరుల కేంద్రం ఏవో వేణుగోపాలరావు వరిలో చేపట్టవలసిన మేలైన యాజమాన్యం గురించి వివరించారు. రబీ కాలంలో ఆర్. ఎన్. ఆర్. 15048, కె.ఎన్. యం. 733, బి. పి. టి. 2841(బ్లాక్ రైస్), 3082 ,ఎన్. ఎల్. ఆర్. 34449, నెల్లూరు ధన్యరాశి రకాలు సాగుకు అనువైనవిగా తెలిపారు. ఆర్. ఎన్. ఆర్. 15048 రకాన్ని నవంబరు రెండో వారం పైన నారు పోసుకొని డిసెంబర్ 15 లోపు నాట్లు వేసుకుంటే మంచి దిగుబడులు పొందవచ్చన్నారు. తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ మహేశ్వర్ రెడ్డి వరి, వేరుశనగలో చేపట్టవలసిన సమగ్ర కలుపు నివారణ చర్యల గురించి వివరించారు. యదేచ్ఛగా కలుపు మందుల వాడకంతో నేలలు నిర్జీవమై, నిస్సారమవుతాయని ఆయన హెచ్చరించారు. నిపుణుల సలహా మేరకే కలుపు మందులని వాడాలని ఆయన సూచించారు. శ్రీకాళ హస్తి ఉద్యాన అధికారి పుష్పలత రబీ కాలంలో సాగు చేయవలసిన కూరగాయలు, పూల సాగు గురించి వివరించారు. ఇటీవల పడిన వర్షాలతో దెబ్బతిన్న కూరగాయలను కాపాడుటకు చేపట్టవలసిన చర్యలను తెలిపారు. శిక్షణ ముగింపులో గ్రామస్థాయి వ్యవసాయ సిబ్బందికి పరీక్ష నిర్వ హించి, ఏరీస్ సంస్థ వారు బహుమతులు అందజేశారు. ఈ సంద ర్భంగా శ్రీకాళహస్తి ఏడీఏ రమేష్ రెడ్డి విజేతలను అభినందించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలన్నీ రైతులకు చేరవేసి రబీలో మంచి దిగుబడులు సాధించేలా రైతులకు సాయపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి విస్తరణ సిబ్బందితో పాటు టెక్నికల్ ఏవో సూర్య ప్రకాశ్ రెడ్డి, శ్రీకాళహస్తి ఏవో సుధాకర్ రెడ్డి, తొట్టంబేడు ఏవో సురేంద్రరెడ్డి, కేవీబీపురం ఏవో మురళి, ఏర్పేడు ఏవో షణ్ముగం పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని సన్మానించి టీడీపీ నేత దశరథాచారి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేంద్ర సూక్ష్మ, చిన్న, భారీ పరిశ్రమల శాఖ మంత్రి జితిన్ రామ్ మాంజిని శనివారం ఢిల్లీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరథాచారి సన్మానించారు. కలంకారీ కండువా, కొయ్యతో తయారు చేసిన వేంకటేశ్వరస్వామి ప్రతిమను మంత్రికి అం దజేశారు. అనంతరం గుమ్మడిపూడి దశరథాచారి కొన్ని సమస్య లను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా జగన్మో హన్ రెడ్డి పాలనలో అస్తవ్యస్తమైందన్నారు. ఎలాంటి పరిశ్రమల రాక అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కొన్ని పరిశ్రమలు సబ్సిడీ లేకుండా మూలన పడ్డాయని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విచ్చేసి చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు అనేక సూక్ష్మ, చిన్న, మద్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి సబ్సిడీలు ఇచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలోని హస్తక ళలు, ఖాది గ్రామీణ పరిశ్రమలకు చేయూతనిచ్చి ప్రోత్సహిం చాలని కోరారు. తిరుపతి జిల్లాను ఒక టూరిజం హబ్(హెరిటేజ్)గా అభివృద్ధి చేయాలని దశరథాచారి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా శ్రీకాళహస్తి, వెంకటగిరి చేనేతలను ప్రోత్సహించి ఒక మెగా క్లస్టర్ ను ఏర్పాటు చేయాలని మంత్రినికోరారు.ఇందుకుఆయనసానుకూలంగాస్పందించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

-వీఆర్వో ఎన్. విజయకుమార్

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని గ్రామ రెవిన్యూ అధికారి ఎన్.విజయకుమార్ చెప్పారు. రాజీవ్ నగర్ వీఆర్వో గా శనివారం ఆయన బాధ్యతలు చేపట్టారు. మొదటి రోజే విజయకుమార్ సమస్యలపై దృష్టి సారించారు. రాజీవ్ నగర్ లోని జగనన్న కాలనీలో ఒక ముస్లిం కుటుంబం వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఈ విషయాన్ని వారు వీడియో తీసి సాంఘిక మాధ్యమాలలో పెట్టారు. ఈ సమస్య వీఆర్వో విజయకుమార్ దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే రాజీవ్ నగర్ వద్ద జగనన్న కాలనీకి చేరుకున్నారు. ఎక్సకవేటరు సాయంతో వర్షపు నీటిని పక్కకు మళ్లించారు. దీంతో ముస్లిం కుటుంబం ఊపిరి పీల్చుకుంది. తక్షణమే స్పందించి తమ సమస్యను పరిష్కరించిన వీఆర్వో విజయ్ కుమార్ కు ముస్లిం కుటుంబం వారు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజీవ నగర్ ప్రాంతంలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రాంత ప్రజలకు తాను ఎల్లపుడూ అందుబాటులో ఉంటానని ఆయన చెప్పారు. ఈయన వెంట ఇంజనీరింగ్ అసిస్టెంటు చైతన్య, వెల్ఫేర్ కార్యదర్శి ముబారక్ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై

ఘోర రోడ్డు ప్రమాదం

ఆటోని ఢీకొన్న లారీ

ఆటో డ్రైవర్ మృతి - ఏడుగురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్రు- సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో సమీపంలో జాతీయ రహదారిపై ఆటోని వెనుక నుండి లారీ అతివేగంగా ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ ఉల్లం ముని రాజ (31) ఘటనా స్థలంలోని మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల మేరకు దొరవారిసత్రం మండలం, దొరవారిసత్రం ప్రాంతానికి చెందిన ఉల్లం మునిరాజ కు వివాహమై ఓ భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వృత్తిరీత్యా ఆటో నడుపుకుని జీవనం సాగిస్తున్నాడు. దొరవారిసత్రం మండలం ఏకొల్లు గ్రామానికి చెందన పలువురు మహిళ కార్మికుల ను తడ మండలం మాంబట్టు లోని భారతి లెదర్స్ పరిశ్రమకు తీసుకువెళ్లి విధులు అనంతరం తిరిగి గ్రామానికి తీసుకొచ్చేవాడని బాధితులు తెలిపారు. ఈ నేపథ్యంలో పరిశ్రమ కార్మికులను ఆటోలో తీసుకు వెళుతుండగా మార్గ మధ్యలో ఆర్టీసీ డిపో సమీపంలో సూళ్లూరుపేట వైపు వస్తున్న లారీ ఆటోను వెనక నుండి అతివేగంగా ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ ముని రాజా ఆటో నుండి కింద పడిపోవడంతో వెనక నుండి వస్తున్న మరో లారీ మునిరాజా పై నుండి దూసుకెళ్లింది ఈ సంఘటనతో ఘటనా స్థలంలోనే మునిరాజా మృతి చెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఏడుగురు మహిళకు మాగాని నీరజ, పాలిచర్ల దేవి, పాలి చర్ల విజయలక్ష్మి, బందిలి నిర్మల, షకీలా, కత్తి ఈశ్వరమ్మ, ఉదయ్ కుమార్ కు తీవ్ర గాయాలు కావడంతో 108 సాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్ చేపట్టినట్లు ఎస్సై వేటూరి బ్రహ్మానాయుడు తెలిపారు. బాధితులను పరామర్శించిన ఆర్డీవో కిరణ్మయి ప్రమాదానికి గల కారణాలను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుల కుటుంబీకులు మాకు పరిశ్రమలకు వెళ్లేందుకు ఆటో ప్రయాణాలు సురక్షితం కాదని తెలిసి కూడా తప్పనిసరి పరిస్థితుల్లో ఆటోలను ఆశ్రయిస్తున్నామని మాకు పరిశ్రమలు బస్సు సౌకర్యాన్ని కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆర్డీవో ముందు వాపోయారు. దీనిపై స్పందించిన ఆర్డిఓ తప్పకుండా పరిశ్రమల వారితో సంప్రదింపులు చేసి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు.

రైలు కిందపడి ఒకరు ఆత్మహత్య

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం పనపాకం-పాకాల వారి పల్లి మధ్యలో ఓ వ్యక్తి వేగంగా వెళుతూ ఉండిన రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. పాకాల రైల్వే పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాల ఇలా ఉన్నాయి. చంద్రగిరి మండలం పాకాల వారి పల్లికి చెందిన పాశం రెడ్డి కుమార్ (45) అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవాడు. శుక్రవారం సాయంకాలం 4 గంటల సమయంలో పాకాల వారి పల్లి, పనపాకం మధ్య 73/17-13 స్తంభాల మధ్య వేగంగా వెళుతూ ఉండిన రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైలు భోగీలన్నీ మృతదేహంపై వెళ్ళటంతో శరీరం రెండుగా తెగిపోయి, ఉండ చుట్టుకు పోయింది. స్థానికులు అందించిన సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకుని రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పల్లె పండుగలలో పంచాయతీల అభివృద్ధి

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలంలోని ఉమ్మారెడ్డి గుంట, పుల్లూరు, భీమవరం, చింతపూడి, కలవకూరు గ్రామ పంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. కృష్ణయ్య మాట్లాడుతూ పల్లె పండుగతో పంచాయతీ అభివృద్ధిలో బాటలు నడుస్తాయని అదే విధంగా పంచాయతీ అభివృద్ధి చెందితే మండలం అభివృద్ధి చెందుతుంది మండలం అభివృద్ధి చెందితే జిల్లా అభివృద్ధి చెందుతుంది జిల్లా అభివృద్ధి చెందుతే రాష్ట్రమంతా అభివృద్ధి చెందినట్లు అని సంచి కృష్ణయ్య వివరించడం జరిగింది. ప్రతి పంచాయతీలో 20 లక్షల రూపాయలు సీసీ రోడ్లు విడుదల చేసిందని తెలియజేశారు. గ్రామపంచాయతీలో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దామర ప్రసాద్ నాయుడు, మురళి నాయుడు, కిష్టం నాయుడు, వెంకటేష్, మారాబత్తిన గురవయ్య, పరుశురాం, రవి, చంద్ర, గురువారెడ్డి పాల్గొన్నారు.

యస్వీయూలో చెట్లు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విద్యాలయం లో ప్రతి మూడవ శని వారం జరిగే వర్సిటీ కార్యక్రమం "క్లీన్ అండ్ గ్రీన్" భాగంగా వర్సిటీలో వివిధ ప్రాంతాలలో ఎన్ ఎస్ఎస్ బ్యూరో మరియు ఇంజనీరింగ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చెట్ల నాటే కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు యస్వీయూ లోని వామన రావు భవనం ముందట చెట్లను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులను తట్టుకొని నిలబడాలన్న, జీవజాతికి మేలు జరగా లన్నా గణనీయంగా తగ్గిన చెట్లను అదే స్థాయిలో మనం పెంచాల్సిన సమయం ఆసన్నమైందనీ, దీనిని విద్యార్థులు, సమాజంలో ఉన్న పౌరులు బాధ్యతగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు వర్సిటీలో వివిధ ప్రాంతాలలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్స్ ఆచార్య తులసీ రామకృష్ణారెడ్డి, ఆచార్య సుధారాణి,డీన్ ఆచార్య చంద్రాయుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఆచార్య దామోదరం డాక్టర్ హరికృష్ణ, కల్చరల్ కోఆర్డినేటర్ డా.పత్తిపాటి వివేక్, ఇంజనీర్ తాండవ కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇరుగుళం, కొల్లడం గ్రామాల్లో భూముల సర్వే

ఆందోళన చెందుతున్న పలువురు రైతులు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం ఇరుగుళం,కొల్లడం గ్రామాల్లో ప్రభుత్వ భూములతో పాటు పట్టా భూములను రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్నారు. శనివారం స్థానిక తహసిల్దార్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో జిల్లా ఇన్స్పెక్టర్ సర్వేయర్ రాంప్రసాద్, డివిజనల్ సర్వేయర్ ప్రసాద్, మండల సర్వేయర్ చంద్రశేఖర్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ సురేష్ మరో పదిమంది సచివాలయ సర్వేయర్లు బృందం భూముల సర్వేను చేపట్టారు. శ్రీసిటీ సీఐ శ్రీనివాసులు, ఎస్సై హరిప్రసాద్ పోలీసు బందోబస్తు మధ్య కొల్లడం, ఇరుగుళం తదితర గ్రామాల్లో ఏపీఐఐసీ ఇదివరకే సేకరించిన ప్రభుత్వ భూములతో పాటు వాటిని ఆనుకుని ఉన్న పట్టా భూములను కూడా సర్వే బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి హద్దులను నిర్ణయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ భూములకు పక్కనే ఉన్న పట్టా భూముల సర్వే నెంబరు, వాటి విస్తీర్ణం, అనుభవ దారులు ఎవరు వంటి పలు అంశాలను పరిశీలించి సర్వే ధర వివరాలను నమోదు చేసుకుంటున్నారు. అయితే ఉన్నట్టుండి రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో సర్వే బృందాలు ఇరుగుళం, కొల్లడం ప్రాంతాల్లో భూముల సర్వే చేపట్టడంతో ఈ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. 2006లో ప్రత్యేక ఆర్థిక మండల ఏర్పాటు కోసం ఏపీఐఐసీ పెద్ద ఎత్తున భూసేకరణ చేపట్టిన విషయం తెలిసిందే. పరిశ్రమల ఏర్పాటు కోసం 7500 ఎకరాలను ఈ ప్రాంత రైతుల నుంచి సేకరించి ఏపీఐఐసీ శ్రీసిటీకి అప్పగించింది. కానీ అప్పటినుంచి రెండో విడత భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం కాలేదు. కానీ ప్రస్తుతం పెద్ద ఎత్తున రెవెన్యూ అధికారులు రంగప్రవేశం చేసి భూసర్వే చేపట్టడం వల్ల పలువురు రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు. కనీసం గ్రామసభ నిర్వహించకనే రైతుల భూములను సర్వే చేయడంపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. పైగా భూసర్వేపై స్థానిక ప్రజాప్రతినిధులకు ఎవరికి కూడా సమాచారం లేకపోవడం ఇక్కడ రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. కాగా ఇరుగులంలో సర్వే నెంబరు 145 నుంచి 210 వరకు దాదాపు 200 ఎకరాలు, కొల్లడంలో సర్వే నెంబరు 374 నుంచి 428 వరకు దాదాపు 150 ఎకరాల భూములు సర్వే చేస్తున్నట్టు సమాచారం. అయితే ఈ భూముల సర్వే దేనికోసమో అంతు చిక్కడం లేదు. కానీ ఎఫ్ఎల్ఆర్కి సంబంధించి భూముల విస్తీర్ణం, ఏ రిజిస్టర్లో భూముల విస్తీర్ణం తేడా ఉండటంవల్ల వీటిని సరి చేయడానికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో రికార్డుల పరిశీలించి సర్వే చేస్తున్నట్టు ఈ సందర్భంగా తహసిల్దారు సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. ఏది ఏమైనా ఇరుగుళం, కొల్లడంలో రెవెన్యూ యంత్రాంగం భూముల సర్వే చేపట్టడం చర్చనీయాంశంగా మారింది.

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల సరిహద్దుల్లో మేర్లపాక సమీపంలో పుష్పిత్ స్టీల్ పరిశ్రమ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని ఎంవీఐ దామోదర్ నాయుడు శనివారం పరిశీలించారు. ప్రమాద కారణాలను గుర్తించారు. రాత్రిపూట వాహనాలని ఒకే లైన్లో ఎదురెదురుగా పంపుతున్నందున... వాహన చోదకులు తికమకకు లోనై ప్రమాదాలు జరుగుతున్నాయని దామోదర్ నాయుడు అభిప్రాయపడ్డారు. ఈ ప్రమాదంలో రెండు బస్సుల డ్రైవర్లు గాయపడ్డారని... ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బంది కలగలేదన్నారు. ఈ సమస్యపై మెగా ఇంజనీరింగ్ కంపెనీ సేఫ్టీ ఆఫీసర్ తో మాట్లాడడం జరిగిందన్నారు. రాత్రిపూట అన్ని వాహనాలను వీలైనంతవరకు రెండు వైపులా పంపాలని... పగలు మాత్రమే పనులు చేస్తున్న కారణంగా ఎదురెదురుగా అంటే ఒకే లైన్లో పంపిన, ప్రమాదాలు నివారించే అవకాశం ఉంటుందన్నారు. మెగా కంపెనీ వారు కూడా ఈ ప్రతిపాదనకు అంగీకరించి తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. అవసరమైన అన్ని దగ్గర రిఫ్లెక్టర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈయన వెంట శ్రీకాళహస్తి డిపో మేనేజర్ బాలాజీ పాల్గొన్నారు.

పల్లెపండుగలలో ప్రతిపల్లెకు మౌళిక వసతులు

భూమిపూజలో టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-సత్యవేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో ప్రతిపల్లెకు మౌలిక వసతులు కల్పిస్తామని సత్యవేడు టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు భాగంగా శనివారం ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో గ్రామ సర్పంచులు రూబెన్, గోవిందస్వామి తదితరులు ఆధ్వర్యంలో చిన్నఈటిపాకం, పెద్దఈటిపాకం, కొల్లడం గ్రామాల్లో కొత్త సిమెంటు రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ముఖ్య అతిథులుగా టిడిపి మాజీ మండలాధ్యక్షుడు పరమశివం, షణ్ముగం, శశినాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో అరకొరగా పెండింగ్ సిమెంట్ రోడ్లన్నీ ఈసారి పూర్తవుతుందని అన్నారు. కేవలం సిమెంట్ రోడ్డు నిర్మాణాలే గాక రైతులకు ఉపయోగపడే పంట కుంటలు, పశువుల షెడ్లు పల్లె పండుగ వారోత్సవాల్లో చేపట్టడం జరుగుతుందన్నారు. అంతకుమునుపు ఎంపీడీవో చంద్రశేఖర్,మండల పరిషత్ ఏఈ ఇబ్రహీంఖాన్, ఆయా సర్పంచులతో కలిసి పెద్దఈటిపాకం గ్రామంలో ఆరు లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మూడు సిమెంట్ రోడ్లకు,చిన్న ఈటిపాకంలో ఐదు లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, కొల్లడం గ్రామంలో నాలుగు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ జలజశ్రీ, ఉపాధి ఏపీవో కృష్ణయ్య, లోకమ్మ, టిడిపి నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో పీజీ కోర్సుల సీట్లను భర్తీ చేయాలి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఎస్వీ యూనివర్సిటీలో పీజీ కోర్సుల సీట్లను భర్తీ చేయాలని రిజిస్ట్రార్ భూపతి నాయుడుకి గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శంకర్ నాయక్ కోరారు. గత ప్రభుత్వ హయాంలో వర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాలరాసిన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సెంట్రలైజ్ అడ్మిషన్లు నిర్వహించింది. ఫలితంగా రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో పీజీ అడ్మిషన్ల భర్తీ కాలేకపోయాయి. ఆయా డిపార్ట్మెంట్లలో పీజీ కోర్సుల సీట్లు 40 శాతం కూడా మించలేదు గతంలో నిర్వహించిన అడ్మిషన్ల ప్రక్రియ మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కొనసాగుతుందని ఈ నిబంధనను ఎత్తివేసి ఏపీ పీజీ సెట్ వ్రాసిన విద్యార్థులకు, డిగ్రీ పాసైన విద్యార్థులకు పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజనవ సమాజ్ విద్యార్థి విభాగం నాయకులు ప్రశాంత్, సునీల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇల్లు దగ్ధమైన ఘటన శనివారం తిరుపతి రూరల్ మండలంలోని సీ.మల్లవరం పంచాయితీలో చోటుచేసుకుంది. సీ.మల్లవరం దళితవాడకు చెందిన ఎస్. రామకృష్ణ ఇల్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయింది. ఇంట్లోని వస్తువులు సైతం కాలిబూడిదయ్యాయి. ఉదయం రామకృష్ణ, లక్ష్మీకాంతం దంపతులు ఉపాధి పనికి వెళ్ళగా ఆ సమయంలో లక్ష్మీకాంతం ఇంటి నుండి మంటలను స్థానికులు గమనించి ఆపే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే పూర్తిగా దగ్ధమైందని వారు తెలిపారు. ఈ ఘటనలో 50 వేల రూపాయల నగదు, 10 సవరాల బంగారం, 50వేల విలువగల దుస్తులు, లక్ష విలువ గల మంచం, రిఫ్రిజిరేటర్, మిక్సీ, గ్రైండర్, వాషింగ్ మిషన్ తదితర గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. సుమారు రూ.15 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చునని తెలిపారు. ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అవడంతో ఇంట్లో వస్తువులు మొత్తం కాలిపోయి బాధితులు కట్టుబట్టలతో మిగిలిపోయారు.

తిరుపతి, ఎస్వి వైద్య కళాశాల సఫాయి కర్మచారిస్ ఉద్యోగస్తులకు నెల నెల జీతం ఇవ్వాల్సిందే

విశాలాంధ్ర-తిరుపతి: రుయా ఆసుపత్రి లో పారిశుధ్య కార్మికుల నేషనల్ కమిషన్ చైర్మన్ ఎం. వెంకటేషన్, మినిస్ట్రీ ఆఫ్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్, న్యూఢిల్లీ, నుండి ఈరోజు రుయా ఆసుపత్రి పారిశుధ్య కార్మికులతో నేరుగా చర్చించి వారి సమస్యల గురించి విరివిగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమము రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పారిశుధ్య కార్మికులు వారి సమస్యల గురించి వారి పడుతున్న బాధలు గురించి, ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది మహిళలు లేసి గత మూడు నెలలుగా మాకు జీతాలు సరిగా ఇవ్వడం లేదని , సరిగా డ్యూటీలు కూడా మాకు వేయడం లేదని, కమిషన్ ముందు వారి యొక్క సమస్యల గురించి తెలిపారు. కమిషన్ చైర్మన్ వెంటనే ఏ వన్ యాజమాన్యం వారిని పిలిపించి పది రోజుల్లో జీతాలు చెల్లించవలసిందిగా కంటస్వరంతో వినిపించారు.ఏ వన్ కాంట్రాక్టర్ పది రోజుల్లోపు పారిశుధ్య కార్మికుల జీతాలు చెల్లిస్తామని తెలిపారు.ఇకమీదట ఈ.సి.ఐ, జీ.పీ.ఎఫ్. తదుపరి అంశాలన్నీ కూడా త్వరగా పారిశుధ్య కార్మికులకు చెల్లించాలని కాంట్రాక్టు కు ఆయన తెలిపారు.వెంటనే నేషనల్ కమిషన్ సఫాయి కర్మ చారి చైర్మన్ ఈ సమస్యలు అన్నిటిని కూడా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరసింహులు తో ఫోన్లో విషయాలన్నీ మాట్లాడారు.డి.ఎం.ఈ వెంటనే ఈ సమస్యల్ని పరిష్కరిస్తామని, నేషనల్ సఫాయి కర్మ చారి కమిషన్ చైర్మన్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి ఏ ఆర్ ఎం ఓ డాక్టర్ హరికృష్ణ, అసిస్టెంట్ కమీషనర్, లేబర్ చిన్న లాలప్ప, డిప్యూటీ డైరెక్టర్, లైసెన్ ఆఫీసర్ రమణ, రూపేష్, ఏడి దాతేశ్వరీ, ఏవో రమేష్, ఆఫీస్ సూపరిటెండెంట్ గిరి ప్రసాద్, పారిశుద్ధ కార్మికులు ఏ వన్ కాంట్రాక్టర్, యాజమాన్యము బి మరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్వో వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

నాయుడుపేటలో వర్షం రైతాంగం హర్షం

విశాలాంధ్ర-నాయుడు పేట: నాయుడుపేటమండల వ్యాప్తంగా శనివారం తెల్లవారు జామున 6 గంటల నుండి 9 గంటల వరకు ఎడతెరిపి లేని వర్షం కురిసింది.ఇటీవల తుఫాన్ ప్రభావంతో మండలంలో వర్షాలు కురిసిన విషయం అందరికీ తెలిసిందే. దీనికి తోడు ప్రస్తుతం మండల వ్యాప్తంగా విస్తారంగా చూస్తున్న వర్షానికి, వర్షపు నీరు నీటిగుంటలులోనూ, పంటకాలువలలోను, చెరువులోను చేరి, పల్లెలు జలకలను సంతరించుకున్నాయి. మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో మండల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుంది. గ్రామాల్లో వ్యవసాయం చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. వరి విత్తనాలకు ఒక్కసారిగా రైతులు దిగబడడంతో వరి విత్తనాలకు డిమాండ్ ఏర్పడింది. తీవ్ర ఎండ ప్రభావంతో విలవిల్లాడిన ప్రజానీకం వాతావరణం చల్లబడ్డంతో ఊపిరి పీల్చుకున్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తిరుమల శనివారాల్లో భాగంగా చివరి రోజు మండల కేంద్రంలోని తొట్టంబేడు గ్రామంలోని హరిజనవాడలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం నుంచి నిత్య అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయం వద్ద కోలాటాలు, నృత్య ప్రదర్శనలు జరిపారు. .ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా ఏపీ పంచాయతీ రాజ్ మినిస్ట్రీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చెంచరత్నంయాదవ్ తో పాటు సర్పంచ్ సుబ్బయ్య, మాజీ సర్పంచ్ సిద్దయ్య, గంగాధరం, గ్రామస్తులు మణి, భాస్కర్, రమేష్, రవి, వెంకటేష్, అశోక్ ,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.

చిత్తూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

ముఖ్యమంత్రికి విన్నవించిన చిత్తూరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు విన్నవించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిర్వహించిన సమావేశంలో భాగంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్యమంత్రి ని, సంబంధిత శాఖల మంత్రులను కలిసి వినతి పత్రాలు అందించారు. ప్రధానంగా చిత్తూరు రూరల్, గుడిపాల మండలాల పరిధిలో రైతుల కోసం చెరువుల నిర్వహణ చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. రైతులకు ఎంతో అవసరమైన చెరువుల నిర్వహణ, చెక్ డ్యామ్ ల మరమ్మతులు, కొత్త వాటి నిర్మాణంపై గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శించిందని, ఫలితంగా వర్షపు నీటిని నిల్వ చేసే సామర్థ్యం తగ్గిపోయిందనీ విన్నవించారు. చిత్తూరు రూరల్, గుడిపాల మండలాల పరిధిలో 280 చెరువుల మరమ్మతులు, నిర్వహణ, నూతన చెక్ డ్యామ్ ల నిర్మాణానికి రూ.33.44 కోట్లు అవసరం అవుతుందని అధికారులు అంచనాలు తయారు చేసినట్లు వివరించారు. చిత్తూరు నగరంలోని నీవానది ఆధునికరణ కోసం రూ.175 కోట్లు మంజూరు చేయాలన్నారు. 2018 తెదేపా హయాంలో చిత్తూరు నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాను నీటి సరఫరా కోసం అమృత్ పథకం కింద మంజూరు చేయబడిన అడవి పల్లి రిజర్వాయర్ పనులు 75 శాతం పూర్తయిన అప్పటి వైసిపి ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందని, వెంటనే అడవి పల్లి రిజర్వాయర్ నుండి పైప్ లైన్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి చిత్తూరు నగర ప్రజలకు నీరు అందించాల్సిందిగా కోరారు. నియోజకవర్గంలో నాలుగు ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం రూ.11.50 కోట్లు, చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు, చెన్నై - బెంగళూరు మధ్య చిత్తూరు నియోజకవర్గ పరిధిలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు, టూరిజం, హెల్త్ కేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వినతులపై ముఖ్యమంత్రి, మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

సామాన్యులకు అందుబాటులోకి ఇసుక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గత వైసిపి ప్రభుత్వంలో జగన్ రెడ్డి బృందం సృష్టించిన విధ్వంసానికి బలైన నిర్మాణ రంగానికి జవసత్వాలు అందించేందుకు, ఇసుకను సామాన్యులకు అందుబాటులోకి తీసుకొస్తూ చంద్రబాబు చర్యలు తీసుకోవడం శుభపరిణామం అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం నాయకులు పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు, లభ్యత పెంచేందుకు సీనరేజి రద్దు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటిస్తూ, సీనరేజి రద్దు వల్ల ప్రభుత్వానికి రూ. 200 కోట్ల నష్టం వచ్చినప్పటికీ, ప్రజలకు అవసరమైన ఇసుకను ఉచితంగా ఇవ్వాలనే లక్ష్యం ముందు ఆ భారం చిన్నదేనని చంద్రబాబు పేర్కొనడం పట్ల సామాన్యులు హర్షం వెలిబుచ్చుతున్నారని తెలిపారు. ట్రాక్టర్లు, ఎడ్లబళ్లలో నదులు, వాగులు, వంకల నుంచి ఎవరైనా ఎంత ఇసుక కావాలంటే అంత తీసుకుని వెళ్లవచ్చని స్పష్టం చేస్తూ ప్రభుత్వం నిన్నటి రోజు ఉత్తర్వులు జారీ చేశారని, అలాగే 40 టన్నులకు మించి ఇసుక తీసుకెళుతున్నా అధిక లోడ్ పేరుతో జరిమానాలు విధించబోమని చంద్రబాబు నాయుడు పేర్కొనడం ఆటు వాహన యజమానులకు, ఇటు నిర్మాణ దారులకు కొంత ఉపశమనాన్ని కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.ఎన్డీయే కూటమి గత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ప్రజలు స్థానిక అవసరాలకు ఇసుకను ఉచితంగా తీసుకెళ్ళడానికి విధానపరమైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యాలను సాధించడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం ఏ బుజ్జి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, ఐటిడిపి తిరుపతి జిల్లా నాయకుడు చింత గింజల సునీల్, శివ, భాస్కర్, మణి, షేక్ జిలానీ, వంశీ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌పై కేసు కట్టించాలని ఎమ్మెల్యేను కోరిన సచివాలయ ఉద్యోగులు

విశాలాంధ్ర-వెంకటగిరి: ఐదో వార్డ్ సచివాలయం నందు నిన్న జరిగిన నేలపాటి వెంకట సాయి అనే కార్యదర్శి పై అవార్డు కౌన్సిలర్ దాడి చేసి దుర్భాషలాడుతూ గొడవ చేశారని ఆ కౌన్సిలర్పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చింతకుంట కృష్ణారెడ్డి ఇతర సచివాలయ సిబ్బంది వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణకు వినతి పత్రాన్ని అందించి కౌన్సిలర్పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు స్పందించిన ఎమ్మెల్యే అతనిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్కు పోలీస్ సిబ్బందికి అసోసియేషన్ ద్వారా వినతి పత్రాన్ని అందించారు వెంకటగిరి పోలీస్ సిబ్బంది నాన్ బైబుల్ బుల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి అశోక్ సచివాలయ సిబ్బంది మునీర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

అభివృద్ధి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-ఏర్పేడు: ఏర్పేడు మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు టిడిపి నేతలు అధికారులు కలిసి భూమి పూజ చేశారు. మండలంలోని చిందేపల్లి దళితవాడలో మురికి కాలువల నిర్మాణానికి రూ.5 లక్షల వ్యయంతో టిడిపి నేతలు భూమి పూజ చేయగా టిడిపి నేతలు తులసి కుమార్, చంద్రశేఖర్ ఏపీవో దేవరీ తదితరులు పాల్గొన్నారు. బండారుపల్లి గ్రామంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గురువారెడ్డి ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయగా టిడిపి ఏర్పేడు మండలం అధ్యక్షులు పొన్నారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మేర్లపాక పంచాయతీలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. టిడిపి నేతలు రమణారెడ్డి, కుక్క రమణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక ఉత్సవాలు

విశాలాంధ్ర-సత్యవేడు: శ్రీసిటీ లోని శ్రీ ప్రసన్న వెంకటే శ్వర స్వామి ఆలయంలో ఆలయ వార్షిక ఉత్సవాలు శనివారం అత్యంత వేడుకగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ పరిసరాలు మారు మ్రోగాయి. పరిశ్రమల ఉద్యోగులతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సాహంగా ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. శుక్రవారం సాయం త్రం వేదపండితుల సంకల్పం, కలశపూజ, పుణ్యాహవచనం, వేదపారా యణం కార్యక్రమాలతో వార్షిక ఉత్సవాలు మొదలయ్యాయి. శనివారం తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతంతో ప్రారంభించి గణపతి హోమం, నవగ్రహ హోమం, మహా సుదర్శన హోమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హోమం మరియు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదమంత్రోచ్చరణల మధ్య చేపట్టిన గోపూజ మహోత్సవం పరిసరాల్లో పవిత్ర ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. ఆలయ వార్షిక ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులందరికీ తీర్థ, అన్నప్రసాదాలు అందచేశారు. మధుసూదనరెడ్డి, పిబిఎస్ శాస్త్రి, పల్లేటి బాలాజీ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

దాడి కేసులో నిందితులు అరెస్టు

విశాలాంధ్ర-గూడూరు: దాడి కేసులో ఆరుగురు అరెస్ట్ అయిన సంఘటన గూడూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఐ శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో పట్టణ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన గూడూరు పట్టణ పరిధిలోని ఇందిరా నగర్ లో ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో అత్త మామలపై అల్లుడు, అతని బంధువులు దాడి చేసిన ఘటన చోటు చేసుకుందన్నారు. బాధితుడు చెంచు కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా విసన్న పేటకు చెందిన నిందితులు సుబ్రమణ్యం, విజయ్, భాస్కర్, సురేష్, రాజేష్, నరసింహులు గూడూరు రైల్వే స్టేషన్‌లోని పార్సిల్ కార్యాలయం వద్ద బెయిల్ కోసం లాయర్‌ను కలిసేందుకు ఉండగా, రాబడిన సమాచారం మేరకు ఎస్ఐలు గోపాల్, సుబ్రమణ్యం రాజులు సిబ్బందితో కలిసి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అనంతరం సిబ్బందిని అభినందించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: సూళ్లూరుపేట పట్టణం లోని బస్టాండ్ ఆవరణంలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరు పేట షార్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యులు ఎం. శ్రీనివాసరావు మరియు భారతి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారి సహాయ సహకారాలతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది. లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఆదిశేషా రెడ్డి, అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణ రావు, ట్రెజరర్ అప్పారావు సారథ్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో క్లబ్ సభ్యులు జానకి రెడ్డి, రఘురాం రెడ్డి, కూడా పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు విధించొద్దు



విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం రామచంద్రాపురంలో విద్యుత్ కోతలు విధించవద్దని ఏపీ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శనివారం రామచంద్రాపురం వాసులతో కలిసి తొట్టంబేడు విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. రామచంద్రాపురంలో వందలాది కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. ఈ గ్రామంలో నిత్యం గంటల తరబడి విద్యుత్ కోత విధిస్తుండటంతో ఈ గ్రామ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. విద్యుత్ కోత వేళ దోమల బెడద ఎక్కువై జనం జ్వరాల బారిన పడుతున్నారన్నారు. తాగునీటికి సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఇకనైనా స్పందించి ఈ సమస్య పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర-పిచ్చాటూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లె పండుగతో గ్రామాలకు గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సహకారమైందని రాష్ట్రపతి అవార్డు గ్రహీత మాజీ సర్పంచ్ వద్ద రాజు పేర్కొన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ ఇళంగోవన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అడవి శంకరాపురం గ్రామంలో శనివారం సిమెంట్ రోడ్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతో పరుగులు పెడుతుంది అన్నారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మనీ, మురళి రాజు, చంద్ర, శేషాద్రి, గ్రామ కార్యదర్శి, తేజ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఉపసర్పంచులకు, వార్డు సభ్యులకు ముగిసిన శిక్షణ

విశాలాంధ్ర-సత్యవేడు: మండల పరిషత్ కార్యాలయంలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఉప సర్పంచులు వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. చివరి రోజు శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలోనూ పరిపాలన సజావుగా సాగాలంటే వార్డు సభ్యులు కీలకమన్నారు. ప్రతి వార్డు సభ్యుడు వారి పరిధిలో ప్రజా అవసరాలను గుర్తించి పంచాయతీ సమావేశాల్లో లేవనెత్తాలన్నారు. వార్డు పరిధిలోని సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత వార్డు సభ్యులపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు. అలాగే పంచాయతీలో సర్పంచ్ అందుబాటులో లేనప్పుడు అత్యవసర సమయాల్లో ఉపసర్పంచే కీలక భూమిక పోషించాల్సి ఉంటుంది అన్నారు. నెలకు ఒకసారి పంచాయతీ సమావేశాలను నిర్వహించి స్థానిక సమస్యలపై కూలంకషంగా చర్చించి పరిష్కరించాలన్నారు. అలాగే ఆదాయ వనరులను పెంచుకోవడానికి అని మార్గాలను చూడాలన్నారు. ముఖ్యంగా ప్రతి పంచాయతీలోనూ తాగునీటి సరఫరా, వీధిదీపాలు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం తొలి ప్రాధాన్యతగా ఉండాలన్నారు. తదనంతరం ఉప సర్పంచ్లకు రాజ్యాంగం ద్వారా కలిపిన హక్కులు, వార్డు సభ్యుల విధులు బాధ్యతలు, పంచాయతీరాజ్ చట్టం, నిధుల వినియోగం తదితర అంశాలపై పంచాయతీరాజ్ విస్తరణ అధికారి తరుణాక్ష రెడ్డి వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సత్యవేడు పంచాయతీ సెక్రటరీ మునిరవికుమార్, పలువురు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగతో ప్రగతి పథంలో పంచాయతీలు

విశాలాంధ్ర-నాయుడుపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పల్లెపండుగ కార్యక్రమం ద్వారా పంచాయితీలు ప్రగతిపథంలో పయనిస్తాయని నాయుడుపేట ఎంపీడీవో కె.సురేష్ బాబు అన్నారు. శనివారం నాయుడుపేట మండలం లోని గొట్టిప్రోలు పంచాయతీలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ లోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో రూ 10 లక్షల వ్యయం తో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీలో మౌలిక వసతులు మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిప్రోలు ఎంపీటీసీ సభ్యులు పల్లమాల రామిరెడ్డి, సర్పంచ్ పరసా వెంకటరమణయ్య, అరవ పేరమిడ్ మాజీ సర్పంచ్ నన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఏపీఓ శీలా, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పల్లెల్లో అభివృద్ధే లక్ష్యం: డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్



విశాలాంధ్ర-బుచ్చి నాయుడు కండ్రిగ: గ్రామాల్లో అభివృద్ధి లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమం కోటను ప్రభుత్వం చేపట్టి గ్రామీణ అభివృద్ధికి దోహదపడుతున్నదని జిల్లా ప్రత్యేక అధికారి డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలో శనివారం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. చిన్నాయి గుంట, పెద్ద పాలివేడు, కణమనంబేడు, బివిఎన్ కండ్రిగ, నీర్పాకోట, గాజుల పెళ్లూరు, కుక్కంబాకం, కంచన పుత్తూరు, వేణుగోపాలపురం, కాంపాలెం, నేరిడికండ్రిగ, కారణి, గోవిందప్ప నాయుడు కండ్రిగ, ఆర్ అనంతపురం, వివిఎన్ పురం, పంచాయతీలలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మరియు పశువుల షెడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా ప్రత్యేక అధికారి గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ వారోత్సవాల్లో ఉపాధి హామీ పనులు ఉపయోగపడే ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గ్రామసభల తీర్మానాలు ఆధారంగా ఉపాధి హామీ పథకం కింద ఇప్పటివరకు ఎంపిక చేసిన పనులను కూలీలకు పని చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, తుమ్మల కన్నయ్య నాయుడు, మధు నాయుడు, భాస్కర్ యాదవ్, దళిత నాయకుడు భూపయ్య, చింతపూడి పెంచలయ్య, శశి యాదవ్, వెంట కృష్ణయ్య యాదవ్, ముని చంద్ర నాయుడు, కార్తీక్ నాయుడు, భద్ర, తదితరు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చిపై ఊరేగిన కల్యాణ వెంకన్న

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం శ్రీనివాస మహంగాపురంలో వెలసిన శ్రీ కళ్యాణ వెంకన్న శనివారం బంగారు తిరుచ్చిపై వైభవంగా ఊరేగుతూ భక్తులకు అభయం ఇచ్చారు. ప్రతి శనివారము శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో లక్ష్మి భూదేవి సమేత స్వామి వారు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమివ్వడం ఆనవాయితీ. భక్తులు స్థానికులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ పి. వరలక్ష్మి, టెంపుల్ ఏ ఈ ఓ యమ్. గోపీనాథ్, టెంపుల్ ఆఫీస్ సూపరింటెండెంట్ పి. ముని బాలకుమార్, టెంపుల్ ఇనస్పెక్టర్ కిరణ్ కుమార్ అర్జితం ఇన్స్పెక్టర్ అనంబట్టు ధన శేఖర్ అర్చకులు : కె ఆర్ ఆంజనేయ చార్యులు స్వామి, ఘనాపాటి తీరువెంగడం స్వామి పరిచారిక, టెంపుల్ జమేదర్ వి రమణయ్య మరియు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ఆకస్మికంగా మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం అందించి మానవత్వం చాటుకున్నారు. వివరాలలోకి వెలితే.. మండలంలోని గోవిందవారిపల్లికి చెందిన బలరాం రెడ్డి ఇటీవల అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందాడు. అతనికి 4 కుమార్తెలు, 2 కుమారులు ఉన్నారు. ఈ నేపథ్యం అతని స్నేహితులు మానవతా దృక్పథంతో 71 వేల రూపాయలు మృతుని భార్యకు అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ మాట్లాడుతూ బలరాం కుటుంబంకు ఎటువంటి సమస్య వచ్చినా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ఉమేష్, చిట్టిబాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాపై 'వాక్ ఫర్ ఫ్రీడం'

విశాలాంధ్ర-చిత్తూరు: ఆధునిక బానిసత్వానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా ఐరాలలో 150 మంది పౌరులు భారీ ప్రదర్శన నిర్వహించారు. మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించేందుకు గ్లోబల్ 'వాక్ ఫర్ ఫ్రీడమ్' ఐరాల ఎడిషన్‌లో శనివారం ఉదయం కళాశాలలు, ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల నుండి 150 మందికి పైగా పౌరులు పాల్గొన్నారు. ఈ నడకను ముఖ్య అతిథి రెడ్డి రామ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా మనం నిలబడి గళం విప్పాలని, వాక్ ఫర్ ఫ్రీడమ్ ద్వారా, తమ వాయిస్ స్పష్టంగా ఉంటుందన్నారు. మానవ అక్రమ రవాణా కారణంగా బాధితులైన ప్రజల కోసం నిలబడ తామని, వారిని విముక్తి చేయడానికి కలిసి చేతులు కలుపుదామన్నారు. వాక్ ఫర్ ఫ్రీడమ్ నిర్వాహకులు ఏ21, మూవ్‌మెంట్ ఇండియా, ఆర్‌హెడ్స్ సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. 50కిపైగా దేశాల్లో 500కి పైగా ప్రదేశాల్లో ఈ 'వాక్ ఫర్ ఫ్రీడమ్' జరిగింది.

విష పురుగు కాటుతో బాలిక మృతి

విశాలాంధ్ర-తడ: మండలపరిధిలోని కారూరు గ్రామంలో ఓ బాలికను విష పురుగు కాటు వేయడం తో మృతి చెందిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. తడ పోలీసుల సమాచారం మేరకు కారూరు గ్రామంలో నివసిస్తున్న ప్రభాకరన్ కు వివాహమై ఒక కుమారుడు ఒక కుమార్తె వున్నట్లు కుమార్తె యోగశ్రీ శుక్రవారం తెల్లవారు జామున మూత్ర విసర్జన కోసం నిద్ర లేచి మూత్ర విసర్జన అనంతరం ఇంటిలోకి వచ్చి పడుకొన్న కొంత సేపటికి అస్వస్థతకు గురికావడంతో స్పృహ లేకుండా పోవడం తో కుటుంబ సభ్యులు వెంటనే తడలోని ఓ ప్రైవేటు వైద్య శాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం చెన్నై ఎగ్మోర్ లోని చిన్న పిల్లల హాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స తీసుకుంటున్న యోగాశ్రీ మృతి చెందిందని, విషపురుగు కాటువల్ల పాప మృతి చెందిందని తెలపడంతో తడ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు అందడం తో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తడ పోలీసులు తెలిపారు.

పిడుగుపాటుతో గృహోపకరణాలు ధ్వంసం

విశాలాంధ్ర-బాలాయపల్లి: మండలం లోని గొట్టికాడు గ్రామానికి చెందిన మద్దూరు సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి ఇంటిపై పిడుగు పడింది. శనివారం తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. అదే సమయంలో సుబ్రహ్మణ్యం ఇంటిపై పిడుగు పడడంతో ఇంట్లో ఉన్న టీవీ, ఫ్రిడ్జ్, ఏసీ, వాషింగ్ మిషన్ వంటి విద్యుత్ పరికరాలన్నీ కాలిపోయాయి. దీంతో సుమారు మూడు లక్షల రూపాయలు వరకు నష్టం వాటిల్లిందని, ప్రాణ నష్టం జరగకపోయినా తీవ్ర నష్టం వాటిల్లిందని కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.

పల్లెపండుగతో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర-బాలాయపల్లి: మండలంలోని పల్లెల్లో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాయ పల్లి 27 లక్షలు, కడగుంటలో 8 లక్షలు, నిండలిలో 10 లక్షలు చొప్పున 45 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వినీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చప్పిడి గాయత్రి. పూడేటి వనమ్మ, ఎంపీటీసీ రత్నమ్మ, రామయ్య, ఇన్‌చార్జి ఈఈపీఆర్డీ మోహన్ రాజు, ఏపీఓ మృత్యుంజయరావు, నాయకులు దాసరి రాజగోపాల్ నాయుడు, దాసరి ప్రభాకర్ నాయుడు, కూను శ్రీహరి, గుడి సురేష్, అది వెంకట క్రిష్టా రెడ్డి, దాసరి కోటేశ్వరావు. పులకంటి మురళి, మార్పెల్ల వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

'మీకు తెలుసా' అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: మండలం లోని మేదరపల్లిలోని గ్రామస్తులతో మెడికల్ ఆఫీసర్ కళ్యాణ్ కృష్ణ ఆధ్వర్యంలో కోర్ సంస్థ ఎన్జీవో వాళ్ళు 'మీకు తెలుసా' హెచ్ ఐవి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మెడికల్ ఆఫీసర్ కళ్యాణ్ కృష్ణ మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హెచ్ఐవి ఎలా వస్తుంది రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ప్రజలకు వివరించారు. కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ హెచ్ఐవి టెస్టింగ్, గోప్యత, ఏఆర్టి మెడిసిన్ల గురించి వివరించి 18 నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న అందరూ హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. కోర్ సంస్థ ప్రతినిధి విజయలక్ష్మి మాట్లాడుతూ కండోమ్ యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించా రు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కళ్యాణ్ కృష్ణ, లీనాకుమారి, ఏఎన్ఎం సుగుణ, ఆశా కార్యకర్తలు సుకన్య, సుభాషిణి, ఎంఎల్ హెచ్పి శృతి, అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, కోర్ సంస్థ ప్రతినిధులు తులసి, విజయలక్ష్మి, సరస్వతి, గ్రామస్తులు పాల్గొన్నారు

జీలపాటూరులో గ్రామసభ

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలంలోని జీలపాటూరు గ్రామంలో రీ సర్వే జరిగిన పుడు ఏవైనా పొరపాటులు ఉంటే వాటిని సరిదిద్దు కోమని రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ భాయ్ తెలియ జేశారు. రైతులు రీ సర్వే చేసినప్పుడు చాలా వరకు తప్పులు ఉన్నాయి. సంవత్సరాలకు తడపడుతున్న రైతు యొక్క సమస్య తీరటం లేదని రెవెన్యూ డిపార్ట్మెంట్లో సరిగ్గా ఏ పని చేయటం లేదని గ్రామ ప్రజలు ఓపోతున్నారు. మీ సమస్యలు మా దగ్గరికి తీసుకు వస్తే వెంటనే పరిష్కార మార్గానికి చూస్తామని ఆర్ఐ సంతోష్ భాయ్ తెలియజేయగా గ్రామ ప్రజలు మా పాసుబుక్కులో వన్ బీ లు తప్పుగా వస్తున్నాయి వీటిని సరిచేసి మా పాస్ బుక్ లో అడంగల్ వన్ బీ లో సరిగ్గా ఉండేటట్లు చూడండి మేడం అంటూ గ్రామ ప్రజలు వాపోయారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందముడి శివకుమార్, వీఆర్వో వంశీ, మండల సర్వే పూజిత, గ్రామసర్వేరు లక్ష్మణ్, వీఆర్ఏ కృష్ణ, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

టిడిపి కార్యకర్త అకాల మృతి

విశాలాంధ్ర-చిట్టమూరు: మండలంలోని చిట్టమూరు గ్రామంలో టిడిపి గ్రామ కమిటీ కార్యదర్శిగా పార్టీకి విశేష సేవలు అందించిన బందిల శ్రీనివాసులు అకాల మరణం చెందడంపై చిట్టమూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు అంత్యక్రియల్లో పాల్గొని కన్నీటి పర్యంతమయ్యారు ఈ సందర్భంగా కిషోర్ నాయుడు మాట్లాడుతూ బందిల శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటూ పార్టీనీ బలోపేతం చేస్తూ పార్టీ చేపట్టిన కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ గ్రామ కమిటీ కార్యదర్శిగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవ చేశారని అలాంటి వ్యక్తిని కోల్పోవడం టిడిపి పార్టీకి తీరనిలోటని వారి కుటుంబాన్ని పార్టీ పరంగా అన్ని విధాల ఆదుకొని తమ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం బందిల శ్రీనివాసులు అంత్యక్రియల్లో పాల్గొని పార్థివ దేహా పాడిన మోస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు గ్రామ టిడిపి నాయకులు బాబు నాయుడు, బషీర్, గువ్వల సురేష్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి: పులివర్తి నాని

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండల కార్యాలయంలో ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీలతో మండలంలోని పంచాయతీల అభివృద్ధి పై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీలు బదిలీలు కావడంతో కొత్తగా వచ్చిన వారికి స్థానిక సమస్యల పై అవగాహనతో పాటు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకి సీ.పీ.డి.ఓ సుశీలా దేవి, ఎంపిడిఓ కె.రామచంద్ర, అధికారులు, మండల నాయకులు ఆహ్వానం పలికారు. అధికారులు పలు సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. తుమ్మలగుంట పంచాయతీలో అనధికారికంగా కేవీఎస్ అకౌంట్లు పేరుతో అకౌంట్ను నడుపుతున్నట్లు ఎమ్మెల్యేకు అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులను పక్కదారి మళ్లించడంతో గ్రామ అభివృద్ధిలో పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామస్థాయిలో అభివృద్ధి చెందితేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మఠం భూములకు పంచాయతీ సెక్రటరీలు అనుమతులు ఇవ్వరాదని, గతంలో ఉన్న పంచాయతీ సెక్రటరీలు ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడంతో ఇష్టానుసారంగా అక్రమ కట్టడాలు కట్టడంతో కూల్చినప్పుడు పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, అధికారులు అందరూ సహకరించాలని గ్రామస్తులను కలుపుకొని పనిచేయాలని ఎమ్మెల్యే తెలిపారు.

మహిళలపై లైంగిక వేధింపులు మానుకోవాలి

విశాలాంధ్ర-రొంపిచెర్ల: మహిళలపై లైంగిక వేధింపులు మానుకోవాలని గ్రేట్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జీవిఎస్ బాబు అన్నారు. శనివారం రొంపిచెర్ల పురవీధులలో ఫ్రీడం, నిశ్శబ్ద, నడక కార్యక్రమంపై విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతు న్నాయన్నారు. బాల్యవాహాలను నిర్మూలించి వెట్టి చాకి లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఇందిరా, శ్రీనివాసులు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, సంస్థ ప్రతినిధులు డాక్టర్ రఘునాథ్, కవిత, ఓబులేష్, అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదరించండి.. ఉద్యోగులకు అండగా ఉంటా

రాజ్ కుమార్ యాదవ్

విశాలాంధ్ర-తిరుపతి: పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో పని చేస్తున్న ఉద్యోగస్తుల కోసం నిర్వహిస్తున్న టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ ఎన్నికలలో తనను ఆదరించి అఖండ మెజారిటీ తో గెలిపిస్తే ఉద్యోగులకు అండగా ఉంటానని గంగా రాజ్ కుమార్ యాదవ్ ఉద్యోగస్తులకు పిలుపునిచ్చారు. చైర్మన్ అడుసుపల్లి వాసు బలపరిచిన, టీటీడీ ఎంప్లాయిస్ మాజీ కార్యనిర్వాహ కార్యదర్శి వెంకట రామచంద్ర యాదవ్ ప్రతిపాదిస్తున్న గంగా రాజ్ కుమార్ యాదవ్ శనివారం టీటీడీ ఉద్యోగస్తుల, యూనియన్ నాయకులతో కలిసి భారీ ర్యాలీగా పరిపాలన భవనం వద్దకు తరలివచ్చి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం రాజ్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ జరగబోయే తిరుమల తిరుపతి దేవస్థానం ఎంప్లాయిస్ కోపరేటివ్ బ్యాంక్ ఎన్నికలలో తనను ఆదరించి గెలిపించాలని ఆయన ఉద్యోగస్తులను కోరారు. బ్యాంకును అభివృద్ధి పథంలో తీసుకుపోవడమే కాకుండా ఉద్యోగస్తులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. గత 26 సంవత్సరాలుగా ఉద్యోగస్తుల కోసం నిరంతరం అంకిత భావంతో సేవ చేస్తున్నానని పేర్కొన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం నందు తిరుపతిలో చిన్న మరిన్ని కార్పొరేట్ హాస్పిటలకు అందుబాటులోకి తీసుకొని వచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఉద్యోగస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాల్లో వేడుకగా పల్లె పండుగ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పంచాయతీరాజ్ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సారథ్యంలో పల్లెల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అధికారులను, నాయకులను గ్రామాలకు పంపి, గ్రామాల్లో వేడుకగా పల్లె పండుగలను నిర్వహిస్తూ, పల్లెల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి తెలిపారు. శనివారం ఏర్పేడు మండలం బందారుపల్లి, మన్న సముద్రం, మేర్లపాక, జంగాలపల్లి గ్రామ పంచాయతీల నందు పల్లె పండుగ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సిమెంట్ రోడ్డు డ్రెయిన్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో అధికారులు నాయకులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా, రాజకీయాలకు అతీతంగా పని చేసేటటువంటి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ముందుకు పోతున్నదని గురవారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నైనారు పున్నారావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, పార్టీ సీనియర్ నాయకులు చంద్రా రెడ్డి, గ్రామ నాయకులు శివశంకర్ రెడ్డి, సుబ్రహ్మణ్య యాదవ్, సదా శంకర్, కేకే రమణ, మండల పార్టీ నాయకులు మునయ్య, గుణ యాదవ్, సుధాకర్ రెడ్డి, తులసి, మురళి, నాయకులు నరసింహానాయుడు, గోపాల్ రెడ్డి, శివారెడ్డి, ఎంపీడీవో సౌభాగ్యమ్మ, ఎపిఒ, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చిత్తూరు: రైలు కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చిత్తూర్ నగరం మెకానికల్ గ్రౌండ్ సమీ పంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి నగరానికి చెందిన తేజేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి స్థానికంగా ఒక ప్రైవేట్ కంపెనీ లో మేనేజర్గా విధులు నిర్వహిస్తున్నారని, అయితే శనివారం చిత్తూరు నగర సమీపంలోని మెకానికల్ గ్రౌండ్ వద్ద రైలు కిందపడి మృతి చెందినట్లు స్థానికులు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. అయితే తేజేశ్వర్ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డాడా లేక ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడ్డారా అన్నది తెలియాల్సి ఉందని రైల్వే పోలీసులు తెలిపారు.

పల్లెల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-పెద్దపంజాణి: టిడిపి ప్రభుత్వం తోనే పల్లెల అభివృద్ధికి ధ్యేయంగా పని చేస్తుందని నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సునీల్ రెడ్డి వ్యాఖ్యానించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం మండ లంలోని కొలతూరు పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పల్లెలను పట్టణాలతో సమానంగా అభివృద్ధి చెంది ప్రతి వీధిలోను సిమెంట్ రోడ్డు నిర్మాణాలు మరియు త్రాగుంది ట్యాంకులు వీధి దీపాలు ఏర్పాటు చేసి పల్లెలలో పండగ వాతావరణం తీసుకురావడమే ధ్యేయంగా ప్రణాళిక రూపొందిస్తున్నారని అందుకు నిదర్శనమే నేడు ప్రతి పల్లెలో పండుగ వాతావరణంతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని వారు తెలియజేశారు. ఈ ప్రభుత్వంలో ముందు ముందు ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వారు తెలియజేశారు.

విశాలాంధ్ర
తిరుపతి, చిత్తూరు జిల్లా, ఆదివారం 20 అక్టోబరు 2024

తిరుమంజనం 'పీడ' వదిలింది..!

రాతిమెట్లపై చెక్క పలకలు తొలగింపు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గత ప్రభుత్వ హయాంలో శ్రీకాళహస్తి ఆలయంలో అవినీతి కార్యక్రమాలు జరిగాయని ప్రతిపక్షంలో ఉండిన టీడీపీ నాయకులు అనేక విమర్శలు, ఆరోపణలు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిపై కనీస విచారణ చేయడం కూడా మర్చిపోయారు. అయితే అధికారులు కొన్ని నిర్ణయాలు తీసుకుని కొన్ని మార్పులు చేస్తున్నారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమంజనం గోపురం మెట్లపై ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా చెక్క పలకలను ఏర్పాటు చేశారు. దీనిపై టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు గగ్గోలు పెట్టారు. 27 నక్షత్రాలకు ప్రతీక అయిన మెట్లపై చెక్క పలకలను ఏర్పాటు చేయడం పద్ధతి కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ స్వామి అమ్మవార్లకు అభిషేకం చేయడానికి పరి చారకులు గోపురం మెట్లకు దక్షిణ వైపు ఉన్న సూర్య పుష్కరిణి నీటిని బిందెలతో తీసుకెళతారు. అంతటి పవిత్రంగా భావించే మెట్లపై చెక్క పలకలను ఏర్పాటు చేశారు. అటు నాయకులు, ఇటు అధికారులు స్పందించలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా వాటిని తొలగించాలనే కనీస ఆలోచన కూడా నాయకులకు రాలేదు. ఇన్చార్జి ఈవోగా బాధ్యతలు తీసుకున్న చంద్రశేఖర్ ఆజాద్ కొన్ని మార్పులు... కొన్ని వివాదాలకు శ్రీకారం చుట్టారు. మెట్లపై వేసిన పలకలను తొలగింప జేశారు. దీనిపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే పలకలు వేయించేందుకు సహకరించిన ఇంజనీరింగ్ అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం పట్ల విచారం చేస్తున్నారు.

చెస్ పోటీలలో విజయం సాధించిన యజస్విని

విశాలాంధ్ర - రేణిగుంట: రేణిగుంట శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో చదువుకుంటున్న యజస్విని తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన చెస్ పోటీలలో అండర్ 14 అండర్ 17 విభాగాల్లో విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. విజయం సాధించిన విద్యార్థిని యజస్వినికి మరియు కోచ్ కుమార్ ను స్కూల్ కరస్పాండెంట్ డి స్ఫూర్తి అభినందించారు.

రాష్టస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్లు ఎంపిక

విశాలాంధ్ర - చౌడేపల్లి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం చిత్తూరు జిల్లా స్థాయిలో ఎస్జీఎఫ్ కబడి సెలక్షన్స్ నిర్వహించారు అండర్ 17 బాలికల పోటీల్లో పల్లవి లిఖిత సన పంచల లోహిత సోఫియా అంజుమ్ హేమావతి హేమశ్రీ శాలిని భాగ్యశ్రీ కౌసల్య సంధ్య అనిత డోల శ్రీ నందిని రమ్యలు ఎంపిక అయ్యారు ఈ అదేవిధంగా బాలుర విభాగంలో సందీప్ తిరుమలేష్ యాదవ్ మహేంద్ర నాయుడు మనోజ్ నిరంజన్ జాన్ పీటర్ చరణ్ సంజయ్ దర్శన్ శివ కేశవులు అండర్ 17 బాలుర జట్టుకు ఎంపిక అయ్యారు ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కేసి నవీన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వసంత వాణి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుధాకర్ వైస్ చైర్మన్ రాధిక కబడ్డీ రామచంద్ర పీడీలు వెంకటేష్ అజయ్ సురేష్ నితిన్ మధులత ప్రధానోపాధ్యాయులు నాగరాజ రెడ్డి నాయకులు మని సింగ్ అర్జున్ పవన్ కుమార్ రెడ్డి ప్రసాద్ పి ఈ టి రాజేంద్ర ఉపాధ్యాయులు స్థానికులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వందశాతం వసూళ్లు చేయాలి: డిపిఒ

విశాలాంధ్ర - వి.కోట: పంచాయతీ ల్లో ఇంటి పన్ను లు వంద శాతం చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి పార్వతీ కార్యద ర్శులను ఆదేశించారు. శనివారం మేజర్ పంచాయతీ వి. కోట సచివాలయానికొచ్చిన డిపివో మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. కాల్వలలో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపీడీఓ ఈశ్వర్,ఈవోపిఆర్డీ డి. వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి శివ శంకర్ లు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో పారిశుధ్య నిర్వహణ భేష్

సఫాయి కార్మికులకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలి : జాతీయ సఫాయి కర్మచారీ కమిషన్ చైర్మన్

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్ ను 19.10. 2024వ తేది శని వారం సాయంత్రం 5 గంటలకు జాతీయ సఫాయి కర్మచారీ కమిషన్ చైర్మన్ ఎం. వెంకటేశన్ స్విమ్స్‌ను సందర్శించారని మెడికల్ సూపరిం టెండెంట్ డా.రామ్ తెలియజేశారు .స్విమ్స్ సంచాలకులు , ఉపకులపతి డా? ఆర్.వి .కుమార్ , జాతీయ సఫాయి కర్మచారి. కమిషన్ చైర్మన్ వెంకటేశన్‌కి స్వాగతం పలికారు, స్విమ్స్‌లో సఫాయి కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.పద్మావతి మహిళా వైద్య కళాశాల లెక్చర్ గ్యాలరీ-1లో జరిగిన ఈ కార్యక్ర మంలో కమిషన్ చైర్మన్, స్విమ్స్ అధికారులు. సఫాయి కార్మికులు, కర్మచారీ సంఘం నాయ కులతో సమావేశమై సఫాయి కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ కార్డులు ఇచ్చారా? జీతాలు సక్ర మంగా చెల్లిస్తున్నా రా? తదితర విషయాలను కార్మికులను అడిగి విచారించారు. వృత్తి పరంగా వారు ఎదుర్కొం టున్న సమస్యలపై ఆరాతీశారు. తమకు ఇక్కడ ఎలాంటి. ఇబ్బందు లు, సమస్యలు లేవని వారు పేర్కొన్నారు. అధికారుల నుండి తమకు ఎలాంటి ఒత్తిళ్లు, ఇబ్బందులు లేవని వారు చెప్పారు. స్విమ్స్ కార్మి కుల సంక్షేమానికి చేపడుతున్న చర్యల పట్ల కమీషన్ చైర్మన్ వెంక టేషన్ సంతృప్తి వ్యక్తం చేసి, మరిన్ని మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సఫాయి కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమా లను ఆయన వివరించి అని సక్రమంగా అమలు జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. స్విమ్స్ ఆస్పత్రి కళాశాల, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ బాగుందని చైర్మన్ మెచ్చుకు న్నారు. ఇందులో భాగంగా కార్మికులకు సమస్యలు వున్న యెడల తన కార్యాలయానికి ఈ ఫోన్ నెం: 011-2464 8924 ద్వారా సంప్రదించాలని సూచించారు. అంతకు ముం దు రుయా ఆస్పత్రిలో అధికారులు సఫాయి కార్మికులు, కార్మిక సం ఘం నాయకులతో చైర్మన్ వెంకటేశన్ సమావేశం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, ఆర్.ఎం.ఓ. డా.కోటిరెడ్డి, టిటిడి. లక్ష్మి శ్రీనివాసా మ్యాన్ పవర్ కార్పొరేషన్ (టిటిడి) జనరల్ మేనేజర్ శ్రీరామ్ కుమార్, టిటిడి సివిల్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలాజి, స్విమ్స్ జనరల్ మేనేజర్ బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ వి.రాజశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు సఫాయి కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రాహు-కేతు పూజల్లో ఎక్సైజ్ శాఖ కమిషనర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో శనివారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనరు నితీష్ కుమార్ పాల్గొన్నారు. అంతకు మునుపు ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. ప్రత్యేక రాహు-కేతు పూజల అనంతరం నితీష్ కుమార్ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికపై పరువు నష్టం దావా కేసు నమోదు

కోర్టును ఆశ్రయించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని - పార్టీల పేరుతో లోకల్ పాలిటిక్స్ వద్దు
కలసి పనిచేద్దాం... అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, మంత్రి లోకేష్ తెలిపిన విధంగా కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా తప్పుడు రాతలు రాసిన వారిపై చట్టపరంగా శిక్ష పడాలని చంద్రగిరి ఎమ్మెల్యే న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. బీఎన్ఎస్ చట్టం లోని సెక్షన్ 353 మరియు పీఆర్ బీ చట్టంలోని సెక్షన్ 15 ల కింద కేసు నమోదు చేసి నిందుతులను విచారించి శిక్షించవలసినదిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కోర్టును ఆశ్రయించారు. విచారణలో భాగంగా నేడు కోర్టుకు వచ్చి సత్య ప్రమాణం చేసి తప్పుడు కథనాలను ఆదారాలతో పాటు కోర్టుకు అందించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ నా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట కోసం, చేసిన వాగ్దానం కోసం ప్రజా సేవకుడనై పని చేస్తున్నాను. ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నాను. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను గెలిచిన వారం నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నాను. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గత పది సంవత్సరాలుగా చేయలేని అభివృద్ధి పనులను గెలిచిన నెల రోజుల లోపే నియోజక వర్గంలోని ప్రధాన రహదారుల రోడ్లు వేసి ప్రజల చేత శభాష్ అనిపించుకున్నాను. లోకల్ బస్సులను ఆర్టీసీ అధికారులతో మాట్లాడి పునః ప్రారంభించాను. గోవింద ధామం కు పనులు ప్రారంభించాను .కొన్ని అభివృద్ధి పనులు పూర్తి అయినప్పటికీ మరికొన్ని పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. నిష్పక్షపాతంగా ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఉద్యోగుల బదిలీలు జరిగాయి. నాకు వస్తున్న ఆదరణ అభిమానాన్ని చూసి తట్టుకోలేక మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అతని కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లు కలసి సోషల్ మీడియా వేదికగా నాపై, నా కుటుంబ సభ్యులపై ఏటువంటి ఆధారాలు లేని తప్పుడు వార్తలను పోస్ట్ చేస్తున్నారు. వారి అనుకూల వాదులు ఆ సమాచారాన్ని మరిన్ని గ్రూపులలో షేర్ చేస్తున్నారు. పత్రికలు ఏవైనప్పటికీ పాత్రికేయ మిత్రులకు నేనెప్పుడూ సముచిత స్థానం కల్పించాను. అయినప్పటికీ సాక్షి దినపత్రికలో గడచిన 4 నెలలలో నాపై, నా కుటుంబ సభ్యులపై తప్పుడు వార్తలను ప్రచురించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అను నేను తిరుపతి మొదటి అదనపు సివిల్ కోర్టును ఆశ్రయించి సాక్షి పత్రిక పై పరువు నష్టం దావా కేసు నమోదు చేయడం జరిగింది. తిరుపతి మొదటి అదనపు సివిల్ కోర్టు జడ్జి ముందు నిలబడి సత్య ప్రమాణం చేసి... వాస్త వాలను జడ్జి ముందు ఉంచడం జరిగిందని అన్నా రు. జడ్జి 26వ తేదీకి కేసును వాయిదా వేశారు. అధికారం, పదవి చేతుల్లో ఉన్నప్పటికీ ఎన్నడూ కూడా కక్షపూరితమైన రాజకీయాలకి తావు లేకుండా పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని చంద్రగిరి నియోజకవర్గంలో ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టడం, ప్రశ్నించిన వారిని కొట్టడం ఎన్నడు లేని విధంగా మహిళలపై కూడా తప్పుడు కేసులు పెట్టడం జరిగిందని అన్నారు. నేను ఎక్కడ కూడా కక్షపూరిత రాజకీయాలు చేయలేదని చెప్పారు. ప్రజలు వాస్తవ అవాస్తవాలను తెలుసుకొని నాకు సహకరించిన నియోజకవర్గ ప్రజలకు నేనెప్పుడూ రుణపడి ఉంటాను అని పులివర్తి నాని అన్నారు. పులివర్తి నానిని నాయకులతోపాటు పలువురు అభినందించారు. మండల నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్నదంతా దోచేయ్... దోచుకున్నదంతా దాచేయ్... అనే విధంగా ప్రజల వద్ద నుంచి భయపెట్టి దోచుకున్నారు. నియోజకవర్గంలోని ప్రకృతి వనరులు వాగులు, వంకలు, కొండలు, గుట్టలు సైతం చదును చేసి దోచుకున్నారు. అక్రమ సంపాదనే లక్ష్యంగా కార్యకర్తలను రెచ్చగొట్టి ప్రశ్నించిన వారిపై దాడి చేసి తప్పుడు కేసులు బనాయించి ప్రభుత్వ కార్యాలయాలలో మామూలు వసూలు చేసి సుమారు 5 వేల కోట్లకు పైగా అక్రమంగా సంపాదించారని అన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కార్యకర్తలు ఆవేశపడ్డప్పటికీ అభివృద్ధి లక్ష్యంగా రక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా పనిచేయాలని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని నాని తెలిపారు. వివాదాలకు తావు లేకుండా అధికారం, పదవి చేతిలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యే కోర్టును ఆశ్రయించడం పై నాయకులు, కార్యకర్తలు ప్రశంసల వర్షం .